## సౌదీ అరబియా చక్రవర్తి కింగ్ అబ్దుల్ల మృతి పై సంతాపము తెలిపేందుకు వెలుతున్న దేలెగేషన్ కు నేతృత్వం వహించనున్న ఉప రాష్ట్రపతి

జనవరి 24, 2015

సౌదీ చక్రవర్తి మరియు రెండు పవిత్ర మసీదుల సంరక్షకుడు హిస్ మేజేస్టి కింగ్ అబ్దుల్లా బిన్ అబ్దుల్ అజీజ్ అల్ సౌద్ మరణ వార్త ను భారత ప్రజలు మరియు ప్రభుత్వము తీవ్ర విచారముతో అందుకున్నారు. హిస్ మేజేస్టి కింగ్ అబ్దుల్లా మరణముతో, సౌదీ అరబియా రాజ్యం ఓ గొప్ప నేతను మరియు అందరూ గౌరవించే ఓ నాయకుణ్ణి ఈ ప్రపంచము కోల్పోయింది. ఆయన నాయకత్వములో సౌదీ అరబియా రాజ్యం సాధించిన అభివృద్ధి ఆయన యొక్క దూరదృష్టికి తార్కాణం.

కింగ్ అబ్దుల్ల నాయకత్వములో వున్న సౌదీ అరబియా తో భారత్ దగ్గరి స్నేహ బంధాలను కలిగివుంది. ఈ బంధాలను సౌదీ అరబియా రాజ్యమును తమ ఇల్లుగా చేసుకున్న వేలాది ప్రవాస భారతీయ సమూహం మరింత బలపరచింది.

ఈ సందర్భముగా భారత ప్రభుత్వం ఒక రోజు - 24 జనవరి 2015 (శనివారము) న - శోక దినముగా ప్రకటించింది మరియు జాతీయ జెండాలను హాఫ్-మాస్ట్ గా ఎగురపేశారు. రియాద్ లో భారత్ ప్రభుత్వము తరఫున సంతాపము వ్యక్తం చేయడానికి 24 జనవరి 2015 న వెళ్ళిన డెలిగేషన్ కు గౌరవనీయులైన ఉప రాష్ట్రపతి శ్రీ ఏం. హమీద్ అన్సారీ నేతృత్వం వహించారు.

గౌరవనీయులైన రాష్ట్రపతి, శ్రీ ప్రణబ్ ముఖర్జీ మరియు గౌరవనీయులైన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడి తమ సంతాప సందేశాలను సౌదీ చక్రవర్తి మరియు రెండు పవిత్ర మసీదుల సంరక్షకుడు హిస్ మేజేస్టి కింగ్ సల్మాన్ బిన్ అబ్దుల్ అజీజ్ అల్ సౌద్ కు పంపారు.

న్యూ ఢిల్లీ

24 జనవరి 2015